సాక్షి
సంగారెడ్డి

ఆదివారం । 30 । జూలై । 2023

8లో

న్యూస్‌రీల్

పంట నష్టపరిహారంతో ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి జయరాజు

29ఎస్ఎన్జి52:

గొల్లపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గొల్లపల్లిలో వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు వేలాది ఎకరాలు పంటలు దెబ్బతిని చిన్న, సన్నకారు రైతులు దీనస్థితిలో ఉన్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి, జిల్లా నాయకుడు మాణిక్యరెడ్డి, రైతులు పాల్గొన్నారు

సోదర భావంతో పండగలు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్

29పీటీసీ32:

ప్రార్థనలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయ

పటాన్‌చెరు టౌన్: పండగలను హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం మొహర్రంను పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన పీర్ల ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. పీర్లలను దర్శించుకుని చద్దరు కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారన్నారు. ఒకరి సాంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవాలని, దీంతో సోదర భావం పెంపొందుతున్నారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

ఫొటో: 29ఎస్ఎన్

దరఖాస్తుదారులతో చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: నియోజకవర్గంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా శనివారంతో ముగిసింది. రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ సొంత నిధులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేత కార్యక్రమం చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణ 11 రోజుల పాటు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 14,900 మంది డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తులు అందజేశారు. అందులో ఆటో డ్రైవర్స్ 270, ట్రాక్టర్ రైతులు 150, దివ్యాంగులు 450, మహిళలు 1800 ఉన్నారు. 31వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి లెర్నింగ్ లైసెన్సులు అందజేస్తామని చింతా ప్రభాకర్

వ్యాపారం.. ఇక బంగారం!

మీకు వ్యాపారం చేయాలనుందా?.. ఏ వ్యాపారం చేస్తే బాగా లాభాలు వస్తాయని అనుకుంటున్నారు? అందులో మెలకువలు తెలుసా? తక్కువ పెట్టుబడిలో ఎక్కువ లాభాలు ఎలా సంపాదించవచ్చో.. ఇంతకు ఏ వ్యాపారం చేస్తే లాభసాటిగా ఉంటుంది? ఇలా తదితర విషయాలు తెలుసుకోవాలంటే విఠల్ అనే వ్యక్తిని కలవాల్సిందే.. ఇంతకూ విఠల్ ఎవరు? ఆయన గురించి తెలుసుకోవాలని, వ్యాపారం చేయాలని ఆసక్తిగా ఉంటే ఇది మీ కోసమే..

- మెలకువల పాఠాలు
- చిన్నపాటి వ్యాపారులకు ఎంతో మేలు
- శిక్షణ ఇస్తున్న విఠల్
- సంగారెడ్డిలో రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ పాఠశాల ఏర్పాటు



ఫలితాలు పంచుకుంటున్నాం

తాము చెప్పే మెలకువలు మొదట తమ వ్యాపారాల్లో అమలు చేస్తున్నాం. మంచి లాభాలు ఉండటంతో ఇవి అందరికీ తెలియాలన్న ఉద్దేశంతోనే శిక్షణ ఇస్తున్నాం. అవసరమైతే ఆయా వ్యాపారికి అసైన్‌మెంట్లు కూడా ఇస్తాం. వ్యాపార మెలకువలను యూట్యూబ్‌లో లేని కంటెంట్ తాము తెలుగులో అందరికీ అర్థం అయ్యేలా వివరిస్తున్నాం. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించిన వారి నుంచి మంచి స్పందన వస్తోంది.

- జి.విఠల్, రిటైల్ బిజినెస్ ట్రెయినింగ్ పాఠశాల నిర్వాహకుడు

సండే స్పెషల్

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: సంగారెడ్డికి చెందిన బి.విఠల్ రిటైల్ బిజినెస్ ట్రెనింగ్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇందులో కిరాణా షాపులు, సూపర్‌మార్కెట్లు, క్లాత్‌స్టోర్లు, మొబైల్ స్టోర్లు ఇలా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు ఆయా వ్యాపార సంస్థలను ఎలా నిర్వహించాలనే అంశంపై శిక్షణ ఇస్తున్నారు. విఠల్‌తో పాటు, మరో ముగ్గురు యువకులు కలిసి సంగారెడ్డి పట్టణంలో నాలుగైదు క్లాత్ స్టోర్స్, మొబైల్ షాపులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారాల్లో వచ్చిన అనుభవాలతో పాటు, మోటివేషనల్ స్పీకర్‌ల వద్ద నేర్చుకుంటున్న కొత్త కొత్త అంశాలను తమ పాఠశాలలోని వ్యాపారులకు విఠల్ పాఠాలు బోధిస్తున్నాడు.

తక్కువ స్టాక్ ఉన్నా..

తక్కువ స్టాక్‌తో ఎక్కువ వ్యాపారం ఎలా చేయాలి? పరిమిత పెట్టుబడి పకడ్బందీగా ఎలా నిర్వహించాలి? వినియోగదారులను ఆకర్షించేలా స్టాక్ ఎలా ప్రదర్శించాలి? సేల్స్‌ను ఎలా పెంచుకోవాలి? మార్కెటింగ్ ఎలా చేయాలి? తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులతో ఎలా వ్యవహరించాలి.. ఇలాంటి అంశాలను తన పాఠశాలలో నేర్పిస్తున్నారు.

కరోనా ప్రభావంతో..

కరోనా ప్రభావం అన్ని రంగాలపై పడింది. చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు స్వయం ఉపాధి కోసం చిన్న పాటి వ్యాపారాలను ప్రారంభించారు. ఇలా అప్పటికప్పుడు కొత్త వ్యాపారాల్లోకి దిగిన వారు సరైన అనుభవం లేక నష్టాల పాలయ్యారు. ఇలాంటి వారు తమ వ్యాపారాలను లాభసాటిగా మార్చుకునేందుకు ఈ వ్యాపార పాఠశాలలో క్లాసులు ఎంతో ఉపయోగంగా ఉంటాయని విఠల్ చెబు

ఆన్‌లైన్‌లో కాస్లులు..

రిటైల్ బిజినెస్ ట్రెయినింగ్ స్కూల్‌లో ఆన్‌లైన్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు. కోర్సును ప్రకారం క్లాసులు ఉంటాయి. డెమో క్లాస్ వినాలంటే రూ.99 చెల్లించాలి. వారానికి రెండు, మూడు క్లాసులు వినాలంటే రూ.499 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ పాఠశాల నిర్వాహకులు ఫీజు అందుబాటులో ఉండటంతో ఎక్కువ మంది వ్యాపారులు తమ పాఠాలు వింటున్నారని విఠల్ చెబుతున్నారు. విఠల్ ఆన్‌లైన్‌లో వ్యాపార పాఠాలు బోధించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు.

సాక్షి సంగారెడ్డి

ఆదివారం । 30 । జూలై । 2023



కల్లు.. కల్తీ ఫుల్లు!

లాభాలే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు రసాయనాలతో ప్రాణాలకు హాని కలిగించే కల్తీ కల్లును తయారు చేస్తున్నారు 8లో



ఇంకా దొరకని కారు ఆచూకీ

అక్కెనపల్లి వాగులో గల్లంతైన కారు ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. సిద్దిపేట సీపీ శ్వేత ఘటనా స్థలాన్ని పరిశీలించారు. 8లో

సదాశివపేట మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్‌రెడ్డి

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపల్ కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డిని సదాశివపేట మున్సిపాలిటీకి, సదాశివపేట మున్సిపల్ కమిషనర్ ఎస్.కృష్ణారెడ్డిని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవిందకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

న్యూస్‌రీల్

పంట నష్టపరిహారంతో ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి జయరాజు



గొల్లపల్లిలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గొల్లపల్లిలో వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు వేలాది ఎకరాలు పంటలు దెబ్బతిని చిన్న, సన్నకారు రైతులు దీనస్థితిలో ఉన్నారన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి, జిల్లా నాయకుడు మాణిక్యరెడ్డి, రైతులు పాల్గొన్నారు

సోదర భావంతో పండగలు

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్



ప్రార్థనలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: పండగలను హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకోవడం తెలంగాణ సంప్రదాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం మొహర్రంను పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలో నిర్వహించిన పీర్ల ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. పీర్లలను దర్శించుకుని చద్దరు కప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారన్నారు. ఒకరి సాంప్రదాయాలను మరొకరు గౌరవించుకోవాలని, దీంతో సోదర భావం పెంపొందుతున్నారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



దరఖాస్తుదారులతో చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: నియోజకవర్గంలో చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా శనివారంతో ముగిసింది. రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ సొంత నిధులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేత కార్యక్రమం చేపట్టారు. దరఖాస్తుల స్వీకరణ 11 రోజుల పాటు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 14,900 మంది డ్రైవింగ్ లైసెన్స్‌కు దరఖాస్తులు అందజేశారు. అందులో ఆటో డ్రైవర్స్ 270, ట్రాక్టర్ రైతులు 150, దివ్యాంగులు 450, మహిళలు 1800 ఉన్నారు. 31వ తేదీ నుంచి లెర్నింగ్ లైసెన్సులు అందజేస్తామని చింతా ప్రభాకర్ తెలిపారు.

ప్రమాదకర శిథిలాలు కూల్చివేయండి

- పురపాలకశాఖ మంత్రి కేటీఆర్



టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కమిషనర్

నారాయణఖేడ్: భారీ వర్షాల కారణంగా తలెత్తిన సమస్యలను మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నుంచి శనివారం టెలీకాన్ఫరెన్స్‌లో కమిషనర్ గోపు మల్లారెడ్డి, చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న శిథిలాలను కూల్చివేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలన్నారు.

వ్యాపారం.. వినూత్న పాఠం

విద్యాబోధనకు పాఠశాలలు, కాలేజీలున్నాయి. ఉద్యోగాల కోసం పోటీ పడే అభ్యర్థులకు కోచింగ్ సెంటర్లు వెలిశాయి. కొత్తగా వ్యాపారాలు చేసుకునేవారికి మెలకువలు నేర్పేదెవరు? ఎంతో కొంత అనుభవం ఉంటేనే ఆయా వ్యాపారాల్లో రాణించేందుకు అవకాశం ఉంది. ఇలాంటి వారి కోసం సంగారెడ్డిలో వినూత్నంగా రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇందుకు విఠల్ అనే వ్యక్తి వ్యాపారంపై ఆసక్తి ఉన్న వారికి మెలకువలు నేర్పిస్తున్నారు. ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించడం వంటి విషయాలను వివరిస్తున్నారు.

- చిన్నపాటి మెలకువలతో ఎంతో లాభాలు
- శిక్షణ ఇస్తున్న విఠల్
- సంగారెడ్డిలో రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ పాఠశాల ఏర్పాటు



సండే స్పెషల్

ఫలితాలు పంచుకుంటున్నాం

మేము చెప్పే మెలకువలు మొదట మా వ్యాపారాల్లో అమలు చేస్తున్నాం. మంచి లాభాలు ఉండటంతో ఇవి అందరికీ తెలియాలన్న ఉద్దేశంతోనే శిక్షణ ఇస్తున్నాం. అవసరమైతే ఆయా వ్యాపారికి అసైన్‌మెంట్లు కూడా ఇస్తాం. వ్యాపార మెలకువలను యూట్యూబ్‌లో అందరికీ అర్థం అయ్యేలా వివరిస్తున్నాం. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించిన వారి నుంచి మంచి స్పందన వస్తోంది.

- జి.విఠల్, రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ పాఠశాల నిర్వాహకుడు

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి: సంగారెడ్డికి చెందిన బి.విఠల్ రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇందులో కిరాణా షాపులు, సూపర్‌మార్కెట్లు, క్లాత్‌స్టోర్లు, మొబైల్ స్టోర్లు ఇలా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి పలు అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. విఠల్‌తో పాటు, మరో ముగ్గురు యువకులు కలిసి సంగారెడ్డి పట్టణంలో నాలుగైదు క్లాత్ స్టోర్స్, మొబైల్ షాపులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారాల్లో వచ్చిన అనుభవాలతో పాటు, మోటివేషనల్ స్పీకర్ల వద్ద నేర్చుకుంటున్న కొత్త అంశాలను తమ పాఠశాలలోని వ్యాపారులకు విఠల్ పాఠాలు బోధిస్తున్నారు.

తక్కువ స్టాక్ ఉన్నా..

తక్కువ స్టాక్‌తో ఎక్కువ వ్యాపారం ఎలా చేయాలి? పరిమిత పెట్టుబడి పకడ్బందీగా ఎలా నిర్వహించాలి? వినియోగదారులను ఆకర్షించేలా స్టాక్ ఎలా ప్రదర్శించాలి? సేల్స్‌ను ఎలా పెంచుకోవాలి? మార్కెటింగ్ ఎలా చేయాలి? తమ సంస్థలో పనిచేసే ఉద్యోగులతో ఎలా వ్యవహరించాలి.. ఇలాంటి అంశాలను తన పాఠశాలలో నేర్పిస్తున్నారు.

కరోనా ప్రభావంతో..

కరోనా ప్రభావం అన్ని రంగాలపై పడింది. చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. తప్పనిసరి పరిస్థితుల్లో వారు స్వయం ఉపాధి కోసం చిన్న పాటి వ్యాపారాలను ప్రారంభించారు. ఇలా అప్పటికప్పుడు కొత్త వ్యాపారాల్లోకి దిగిన వారు సరైన అనుభవం లేక నష్టాల పాలయ్యారు. ఇలాంటి వారు తమ వ్యాపారాలను లాభసాటిగా మార్చుకునేందుకు ఈ వ్యాపార పాఠశాలలో క్లాసులు ఎంతో ఉపయోగంగా ఉంటాయని విఠల్ చెబుతున్నారు.

ఆన్‌లైన్‌లో క్లాసులు..

రిటైల్ బిజినెస్ ట్రైనింగ్ స్కూల్‌లో, ఆన్‌లైన్ లోనూ శిక్షణ ఇస్తున్నారు. కోర్సు ప్రకారం క్లాసులు ఉంటాయి. డెమో క్లాస్ వినాలంటే రూ.99 చెల్లించాలి. వారానికి రెండు, మూడు క్లాసులు వినాలంటే రూ.499 చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు అందుబాటులో ఉండటంతో ఎక్కువ మంది వ్యాపారులు తమ పాఠాలు వింటున్నారని విఠల్ చెబుతున్నారు. విఠల్ ఆన్‌లైన్‌లో వ్యాపార పాఠాలు బోధించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు.

అమరవీరుల త్యాగాలు వివరించాలి

- కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సంగారెడ్డి టౌన్: అమరుల యాదిలో పేరుతో జిల్లా వ్యాప్తంగా సామాజిక చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్ తెలిపారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 18వ తేదీన సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, యస్.రమేశ్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రతాప్‌గౌడ్, రంగన్నగౌడ్, నాగరాజ్ గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

సింగూరుకు వరద

పుల్‌కల్(అందోల్): సింగూరు ప్రాజెక్ట్‌కు వరద కొనసాగుతోంది. జూలై మొదటి వారం నుంచి ఇప్పటి వరకు డ్యామ్‌లోకి 6.5 టీఎంసీల నీరు చేరింది. శనివారం సాయంత్రం వరకు 2,543 క్యూసెక్కుల నీరు చేరిందని ప్రాజెక్టు ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు. 29.917 టీఎంసీల సామర్థ్యంగల ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 25.261 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. మూడు వారాలుగా ఇన్‌ఫ్లో వస్తుండటంతో నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తమై నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

రైతుల ఆశలపై నీళ్లు



వట్‌పల్లి మండలం పల్వట్లలో నీట మునిగిన పత్తిపంట

- భారీగా పంట నష్టాన్ని మిగిల్చిన వర్షాలు
- నీట మునిగిన పత్తి, సోయా పంటలు
- ఆకులు ఎర్రబారి దిగుబడిపై చూపనున్న ప్రభావం
- పప్పుదినుసు పంటలకూ నష్టం

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: భారీ వర్షాలు రైతుల ఆశలపై నీళ్ల చల్లాయి. వారం పాటు ఎడతెరపి లేకుండా కురిసిన వానలు భారీగా పంట నష్టాన్ని మిగిల్చింది. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో అవి నీట మునిగాయి. ప్రధానంగా పత్తి, సోయా, పప్పుదినుసు వంటి ఆరు రకాల పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. వానాకాలం సీజన్‌లో వర్షాలు ఆలస్యంగా కురిశాయి. దీంతో రైతులు విత్తనాలు వేసుకోవడం కాస్త జాప్యం జరిగింది. ఈ కారణంగా పత్తి, సోయా మొలకెత్తి పక్షం రోజులే అవుతున్న కారణంగా మొలకలు చిన్నగా ఉన్నాయి. ఈ తరుణంలో పంట పొలాల్లోకి వరద నీరు చేరడంతో పంటలు రంగు మారే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా పత్తి పంట ఆకులు ఎర్రబారే ప్రమాదం ఉంది. ఇది దిగుబడిపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కంది, మినుము వంటి పప్పు దినుసు పంటలు కూడా నీట మునిగింది.

నామమాత్రంగా పంట నష్టం అంచనా

జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పంటలు నీట మునగగా, వ్యవసాయశాఖ మాత్రం శనివారం నాటికి కేవలం 1,245 ఎకరాల్లో మాత్రమే పంటలు నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చింది. పత్తి పంట వేలాది ఎకరాల్లో నీట మునగగా, కేవలం 549 ఎకరాల్లో మాత్రమే నష్టం జరిగినట్లు తేల్చింది. కంది 203 ఎకరాలు, సోయా 309 ఎకరాలు, మినుము 96 ఎకరాలు, మొక్కజొన్న 18 ఎకరాలు, చెరకు 79 ఎకరాల్లో నష్టం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించింది. పైగా ఈ పంటలు నీట మునిగాయని, పంట పొలాల్లోంచి నీరు తీసేస్తే సరిపోతుందని చెబుతున్నారు.

నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్లలో..

జిల్లాలో అత్యధికంగా నారాయణఖేడ్ వ్యవసాయ డివిజన్ పరిధిలో పంట నష్టం అధికంగా ఉంది. ప్రధానంగా కంగ్టి, నాగల్‌గిద్ద, కల్హేర్ మండలాల్లో ఎక్కువ వర్షం పడింది. అలాగే రాయ్‌కోడ్ డివిజన్‌లో కూడా భారీ వర్షాలు నమోదు కావడంతో ఈ ప్రాంతంలోని పంటలు కూడా దెబ్బతిన్నాయి. కాగా వరి, చెరకు పంటలకు అంతగా నష్టం లేదని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. చెరకు పంటను ఎక్కువగా, నవంబర్, డిసెంబర్‌లో నాటుకున్నారు. ఇప్పు డిప్పుడే వరి నాట్లు పడుతున్నాయి. ఈ వర్షాలకు ఈ రెండు ప్రధాన పంటలకు పెద్దగా నష్టం చేకూర్చలేదనే అభిప్రాయం ఉంది.

కాంగ్రెస్‌కు మరో ఝలక్

- బీజేపీలో చేరిన డీసీసీబీ మాజీ చైర్మన్ ఎం.జైపాల్ రెడ్డి



జైపాల్‌రెడ్డిని బీజేపీలో చేర్చుకుంటున్న తరుణ్ చుగ్

జహీరాబాద్: ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, మాజీ మంత్రి దివంగత ఎం.బాగారెడ్డి తనయుడు ఎం.జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. శనివారం ఢిల్లీలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ సమక్షంలో, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. జైపాల్ రెడ్డి తండ్రి దివంగత ఎం.బాగారెడ్డి జహీరాబాద్ అసెంబ్లీకి వరుసగా ఏడు పర్యాయాలు, మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎంపీగా గెలిచారు. రెండు దశాబ్దాలుగా జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. కొంతకాలంగా పార్టీలో తగిన ప్రాధాన్యత లభించడం లేదని అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికలలో జహీరాబాద్ పార్లమెంట్ టికెట్ ఆశించి భంగపడ్డారు. వచ్చే ఎన్నికల్లో అయినా ఎంపీ టికెట్ కేటాయించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కలిసి కోరారు. అయినా సానుకూల స్పందన రానందునే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారనే అభిప్రాయాన్ని సన్నిహితులు వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిచే అవకాశం ఉన్నా అనామకుడికి టికెట్ కేటాయించారని అసంతృప్తితో ఉంటూ వచ్చారు. వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేయాలనే యోచనతో బీజేపీలో చేరారనే ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వై.నరోత్తం ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. జైపాల్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ వీడటంతో ఆ పార్టీ శ్రేణులు నైరాశ్యంలో ఉన్నాయి.

నిజమైన ఎస్టీలు లంబాడాలు

- టీబెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్



సమావేశంలో పాల్గొన్న టీబేస్ నాయకులు

జహీరాబాద్ టౌన్: నిజమైన ఎస్టీలు లంబాడాలని తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం(టీబేస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్ అన్నారు. పట్టణంలోని బంజారా భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవి పుత్రులైన లంబాడాలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీ కేటగిరిలోకి వచ్చారన్నారు. వారి వేష, భాష, ఆర్థిక పరిస్థితులు, జీవన విధానం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని బీఆర్ అంబేడ్కర్ ఎస్టీ జాబితాలో చేర్చారన్నారు. బీజేపీ ఎంపీ సోయం బాపురావు ఎస్టీ ఉపకులాల్లో చిచ్చుపెట్టడం మంచిదికాదన్నారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించిన లంబాడాల ఆత్మగౌరం దెబ్బతీసే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. రెచ్చగొట్టే ప్రకటనలు చేయరాదని హితవు పలికారు. కార్యక్రమంలో టీబేస్ నాయకులు తుకారాం, హన్మంత్ పవార్, దేవీసింగ్ రాథోడ్, రమేశ్ బానోత్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్ సమీప మామిడి వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శనివారం ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వసంత నాయక్ స్థలాన్ని పరిశీలించారు. ఏటా వాగు పొంగి పొర్లుతుండటంతో రేజింతల్‌తో పాటు ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వాగుపై ఉన్న కల్వర్టుపై నుంచి నీరు ప్రవహించడంతో రేజింతల్–ఝరాసంగం మార్గంలో రాకపోకలు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు వాగును పరిశీలించి సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. దీంతో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వసంత నాయక్ మామిడి వాగును సందర్శించారు.

పాతపెన్షన్ పునరుద్ధరించాలి

- టీఎస్ సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ



సదాశివపేటలో మాట్లాడుతున్న స్థితప్రజ్ఞ

సదాశివపేట(సంగారెడ్డి): రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శనివారం సాయంత్రం పట్టణానికి చేరుకుంది. యాత్రకు ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు ఘనస్వాగతం పలికారు. బస్టాండ్ సమీపంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు స్థితప్రజ్ఞ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంకల్ప రథయాత్ర వికారాబాద్ వైపు వెళ్లింది. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నరేశ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాంచందర్, కోశాధికారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఉద్యమం

సంగారెడ్డి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరిచాలని రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ డిమాండ్ చేశారు. ఇందుకోసం చేపట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర శనివారం సంగారెడ్డికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను నెరవేర్చాలని లేనిపక్షంలో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



హద్నూర్‌లో మాట్లాడుతున్న ఎస్పీ రమణకుమార్

న్యాల్‌కల్(జహీరాబాద్): శాంతి భద్రతలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ రమణ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని హద్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించి, కర్ణాటకకు సరిహద్దు మండలంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది కొరతను విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లగా, సిబ్బంది కొరత అన్ని ప్రాంతాల్లో ఉందన్నారు. ప్రస్తుతం సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. ఆయన వెంట జహీరాబాద్ డీఎస్పీ రఘు, రూరల్ సీఐ వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ రామ నాయుడు ఉన్నారు.

రాయికోడ్(అందోల్): రాయికోడ్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శనివారం తనిఖీ చేశారు. రికార్డుల పరిశీలించారు. చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు.

క్లుప్తంగా

కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేస్తా

ఎమ్మెల్యే మాణిక్‌రావు



కానిస్టేబుల్ అభ్యర్థులు ఇచ్చిన వినతి పత్రాన్ని చదువుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: టీఎస్ఎస్‌పీ బెటాలియన్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే మాణిక్‌రావు హామీ ఇచ్చారు. శనివారం వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. 46 జీఓతోనే తమకు న్యాయం జరుగుతుందని, కొంత మంది దీన్ని వ్యతిరేకించడాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. 2018లో జారీ చేసిన నోటిఫికేషన్‌తో 95 శాతం నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల వారికే ఉద్యోగాలు దక్కుతాయని పేర్కొన్నారు. ఈ జీవోతో అన్ని జిల్లాల అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని చెప్పారు.

మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



హైమాస్ట్ లైట్లు, రోడ్డు డివైడర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మోడల్‌గా పట్టణంగా నారాయణఖేడ్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. రూ.1.50 కోట్లతో పట్టణంలోని ఖేడ్- హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై లైట్లు, నిర్మించిన రోడ్డు డివైడర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్‌తో కలిసి శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాన రహదారులు ఆహ్లాదకరంగా కనిపించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మున్సిపాలిటీకి మరో రూ.10 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కమిషనర్ మల్లారెడ్డి, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒకరి రిమాండ్

నర్సాపూర్: డబ్బులు తీసుకొని మోసాలకు పాల్పడుతున్న ఓ మాజీ విలేకరి విభీషణ్‌రెడ్డిని అరెస్టు చేసినట్లు సీఐ షేక్‌లాల్‌మధార్, ఎస్ఐ శివకుమార్ తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి భూమిని పట్టా చేసేందుకు నర్సాపూర్‌కు చెందిన ఓ వ్యక్తి వద్ద రూ.3లక్షలు, కాలేజీలో సీటు ఇప్పిస్తానని సదాశివపేటకు చెందిన ఓ విద్యార్థి నుంచి డబ్బులు తీసుకొని మోసం చేశాడన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

కల్లు.. కల్తీ ఘల్లు!

సాక్షి, సిద్దిపేట: జిల్లాలో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువవుతోంది. ఎక్సైజ్ అధికారులు అంతంత మాత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాల అధికారులు కల్లు దుకాణాలలో కల్తీ కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా 'మామూలు'గానే తీసుకుని వదిలేస్తున్నారని సమాచారం. దీంతో కల్లు డిపోలలో కొంత కల్లు... అధిక లాభాల కోసం ప్రాణాలకు హాని కలిగించే రసాయనాలతో తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ,పట్టణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నిల్వ ఉంచిన కల్లును విక్రయిస్తున్న పట్టించుకోవడం లేదు. దీంతో ఇటీవల దుబ్బాకలో జరిగిన ఘటననే నిదర్శనం అని తెలుస్తోంది.

- ఎక్సైజ్ నిఘా కరువు
- అంతంత మాత్రంగానే తనిఖీలు
- జిల్లాలో 178 కల్లు దుకాణాలు
- ఈ యేడాది 114 కల్లు శాంపిల్స్ సేకరణ
- దుబ్బాకలో ఒకరు మృతి.. మరో 60 మందికి అస్వస్థత





కల్లు శాంపిల్స్‌ను సేకరిస్తున్న ఎక్సైజ్ పోలీసులు (ఫైల్)

దుబ్బాకలో ఒకరు మృతి..

ఇటీవల దుబ్బాక మండలంలోని దుంపలపల్లి, బల్వంతపూర్, నర్లెంగడ్డ, పద్మశాలి గడ్డ గ్రామాలకు చెందిన వారు కూలీ పనులకు వెళ్లి వస్తున్న క్రమంలో కల్లు తాగారు. ఈ నెల 27న నుంచి వారికి వాంతులు, విరేచనాలై అస్వస్థతకు గురయ్యారు. ఒకరు మృతి చెందగా, 60 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు కావడంతో దుబ్బాక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు కల్లు తాగడంతోనే వాంతులు, విరేచనాలు అయ్యాయని చెప్పుతున్నారు. ఇప్పటికైన ఎక్సైజ్ అధికారులు స్పందించి మరింత నిఘా పెంచి కల్లు డిపోల నుంచి దుకాణాలకు నాణ్యమైన కల్లును సరఫరా చేసే విధంగా చూడాలని కోరుతున్నారు.

తనిఖీలు చేస్తున్నాం

కల్లు డిపోలు, దుకాణాలను నిత్యం స్టేషన్ ఆ ఫీసర్లు తనిఖీలు చే స్తున్నారు. అనుమానంగా ఉంటే వెంటనే శాంపిల్స్‌ను సేకరించి ల్యా బ్‌కు పంపిస్తున్నారు. ఈ యేడాది ఇప్పటి వరకు 114 శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించాం. మరింత నిఘా పెంచుతాం.

–శ్రీనివాస మూర్తి, ఈఎస్

జిల్లా వ్యాప్తంగా..

జిల్లాలో కల్లు గీత కార్మికుల సొసైటీలు 187 ఉండగా కల్లు విక్రయ కేంద్రాలు 178 ఉన్నాయి. మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కల్లు దుకాణాల్లో కల్లునే రోజువారీ కూలీలు సేవిస్తున్నారు. రోజంతా కూలీ పని చేసి అలసిపోతుంటారు. వారు అలసటను అధిగమించేందుకు కల్లు తాగుతుంటారు. దీనిని అదనుగా భావిస్తున్న పలువురు కల్లును హాని కరమైన రసాయనాలతో తయారు చేస్తూ ప్రజలకు అంటగడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ కల్లుకు యువకులు, కూలీలు బానిసలవుతున్నారు. తెలసీ తేలియ నివయసులో కల్లు తాగడం అలవాటు చేసుకొని మత్తుకు బానిసలవుతున్నారు. ఈత, తాటీ వనాలు ఉన్నప్పటికీ కల్లు పారిన..... పారకున్నా బోరింగ్, బావుల నీళ్లు, ఇతర రసాయనలతో ఏరులైపారుతో ంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే గానీ.... సోషల్ మీ డియా, పత్రికల్లో వస్తే గానీ అధికారుల్లో కదలిక రా వడం లేదు. ఒక వేళ వచ్చినా తూతూమంత్రపు తనిఖీలు...శాంపిళ్ల సేకరణకే పరిమితం అమవుతున్నారు.

తనిఖీలు నామమాత్రం

జిల్లాలో కల్లు దుకాణాల్లో ఎక్సైజ్ అధికారులు అంతంతమాత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారు. డిపోలు, దుకాణాల వారీగా పలువురు అధికారులు, సిబ్బందికి నెలనెలా ముడుపులు అందుతుండమే ఇందుకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ యేడాది ఇప్పటి వరకు 114 దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. వాటిల్లో నుంచి కల్లు శాంపిల్స్‌ను సేకరించి నిజామాబాద్‌లోని ఎక్సైజ్ ల్యాబ్‌కు పంపించారు. ఎలాంటి హాని లేదని రిపోర్టు వచ్చింది.

బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి పొగలు



బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలోకి చేరిన వరదనీరు

శివ్వంపేట (నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో ఉన్న బీఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజ్ కార్యాలయం నుంచి శనివారం పొగలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శివ్వంపేటలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం అద్దెగదిలో ఉంది. పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకుగాను కార్యాలయంలోకి వరదనీరు చేరింది. శనివారం కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి పొగలు రావడంతో గుర్తించిన స్థానికులు విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరా నిలిపివేయించారు. ఇక్కడి కార్యాలయం వద్ద బీఎస్ఎన్ఎల్ టవర్, ల్యాండ్‌లైన్ ఫోన్లకు సంబంధించి విలువైన పరికరాలు ఉన్నాయి. వాటి పరిరక్షణకు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి పాడైపోవడంతో ఫోన్లు పనిచేయడం లేదు.

సిద్దిపేట సీసీఎస్ ఏసీపీగా సాంబయ్య

సిద్దిపేటకమాన్: సిద్దిపేట పోలీసు కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగా సాంబయ్య నియామకం అయ్యారు. ఆ మేరకు ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ ఏసీపీ (సీటీసీ)గా విధులు నిర్వహించి బదిలీపై సిద్దిపేటకు రానున్నారు.

కారు, బైక్ ఢీ.. ఇద్దరి దుర్మరణం

- కమలాపూర్ వద్ద ఘటన
- ఇరు కుటుంబాల్లో తీరని విషాదం



చాటుకుల తుకారాం



బాయికాడి ఆగమయ్య



మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

పెద్దశంకరంపేట (మెదక్): కారు, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మండల పరిధిలోని కమలాపూర్ వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. నిజాంపేట మండలానికి చెందిన చాటుకుల తుకారం(36), బాయికాడి ఆగమయ్య(56) తమ వ్యక్తిగత పనుల నిమితతం బైక్‌పై పెద్దశంకరంపేటకు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న అల్లాదుర్గం సీఐ జార్జ్, ఏఎస్ఐ సునీత, ఎన్‌హెచ్ హైవే అధికారులు సంఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా ఇద్దరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. తుకారానికి భార్య కవిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాయికాడి ఆగమయ్యకు భార్య సాయమ్మ, కొడుకు, కూతురు ఉన్నారు. కారు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే పరారయ్యాడు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కలిచివేశాయి.

సరుకులు తెచ్చేందుకు వెళ్లి..

నారాయణఖేడ్: సరుకులు తెచ్చేందుకు వెళ్లిన ఇద్దరు మృత్యువాత పడటంతో మండలంలోని నిజాంపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిత్యావసర సరుకుల కోసం వీరిద్దరు బైక్‌పై పెద్దశంకరంపేట వెళ్లారు.. తిరిగి వస్తుండగా కారు మృత్యురూపంలో కబళించడంతో మృతుల కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వరాచారి, ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, నాయకులు, గ్రామస్తులు కోరారు.

ఇంకా దొరకని కారు ఆచూకీ



వాగును పరిశీలిస్తున్న ఏసీపీలు

నంగునూరు(సిద్దిపేట): అక్కెనపల్లి వాగులో గల్లంతైన కారు ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. శుక్రవారం రాత్రి సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత వాగు వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. సీసీ పుటేజీలను పరిశీలించారు. గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. సిద్దిపేట, హుస్నాబాద్ పోలీసులు అర్ధరాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకి అభించలేదు. మళ్లీ శనివారం ఉదయం సిద్దిపేట, హుస్నాబాద్ ఏసీపీలు సురేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్ సీఐలు, ఎస్ఐలు, పోలీసులు వాగు వద్దకు చేరుకొని గాలింపు చర్యలు కొనసాగించారు. డ్రోన్ కెమెరాలు, గజ ఈతగాళ్లతో జల్లెడ పట్టినా కారు ఆచూకి లభించలేదు. ఈ మార్గంలో సీసీ కెమెరాలు ఎక్కడా లేకపోవడంతో కారుకు సంబంధించిన వివరాలు తెలియరాలేదు. వాగు ప్రవాహం క్రమంగా తగ్గుతుండడంతో రాత్రి వరకు వేచి చూస్తామని పోలీసులు తెలిపారు. వాగులో కారు కొట్టుకపోయి ఒక రోజు గడిచినా అచూకి లభించకపోవడంతో కారు అందులో పడిందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక..

- పురుగు మందు సేవించిన యువకుడు
- గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

కొల్చారం (నర్సాపూర్): ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు పురుగు మందు సేవించాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండల పరిధిలోని సంగాయిపేటలో శనివారం ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మృతుడు కుమ్మరి మహిపాల్ (30)కు మూడేళ్ల క్రితం సంగారెడ్డి జిల్లా వట్‌పల్లికి చెందిన సవితతో వివాహమైంది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా దంపతుల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్య తన పుట్టింటికి వెళ్లింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిపాల్ ఈనెల 19న పురుగు మందు సేవించి తన మిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నగరంలోని గాంధీ ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మడుగులో పడి యువకుడి మృతి



రవి మృతదేహం

పాపన్నపేట (మెదక్): టాయిలెట్ కు వెళ్లి మడుగులో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో శనివారం రాత్రి వెలుగు చూసింది. ఎస్ఐ విజయ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పాపన్నపేటకు చెందిన చాకలి రవి(30) మధ్యాహ్నం బస్ స్టాండ్ వైపు వస్తూ టాయ్ లెట్ కోసం వెళ్లి రోడ్డు పక్కన ఉన్న మడుగులో పడి పోయాడు. ముఖం బురదలో కూరుకు పోవడంతో ఊపిరి ఆడక చనిపోయి ఉంటాడని తెలిపారు. అటుగా టాయిలెట్‌కు వెళ్లిన వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ విజయ్ సంఘటన స్థలికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతనికి భార్య స్వప్న ఇద్దరు కొడుకులు, ఒక పాప ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి



మాట్లాడుతున్న టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి

మెదక్: ఆర్టీసీ కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలను అమలు చేయాలని ఆర్టీసీ తెలంగాణ మజ్దూరి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా కార్మికులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్మికులకు సంబంధించి సీసీఎస్‌లో ఉన్న రూ.11 వందల కోట్లు యాజమాన్యం వాడుకుందని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే అయ్యర్ పెన్షన్ కంట్రిబ్యూషన్‌ను యాజమాన్యమే చెల్లించాలన్నారు. రోజుకు 12 నుంచి 16 గంటల పాటు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో టీఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడి రాధకిషన్ రావు, ముఖ్య ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య సలహాదారులు బి.యాదయ్య, కోశాధికారి రాఘవ రెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చేపలు పట్టేందుకు వెళ్లి..

- వ్యక్తి మృతి



మహేశ్ (ఫైల్)

గజ్వేల్‌రూరల్: చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందిన ఘటన శనివారం వెలుగుచూసింది. గజ్వేల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముట్రాజ్‌పల్లికి చెందిన మాదగారి మహేశ్ (28)కు మూడేళ్ల క్రితం కుకునూర్‌పల్లి మండలం రామచంద్రాపురానికి చెందిన కల్యాణితో వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర బాబు ఉన్నాడు. మహేశ్ ట్రాలీ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన స్నేహితుడితో కలిసి సంగాపూర్ మార్గంలో బరి చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత అతని మిత్రుడు ఇంటికి రాగా... మహేశ్ అక్కడే ఉండిపోయాడు. మరునాడు ఉదయం చెరువు సమీపంలో మహేశ్‌కు చెందిన ద్విచక్ర వాహనం, చెప్పులు, బట్టలు ఉన్నట్లు గుర్తించిన స్థానికులు బాధిత కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. కుటుంబీకులు, పోలీసులు చెరువులో గాలింపు చేపట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యం



రాజేష్ భుయాన్



శ్యామ్‌రావు (ఫైల్)

తెల్లాపూర్‌లో..

రామచంద్రాపురం (పటాన్‌చెరు): కొల్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకరు అదృశ్యమయ్యారు. తెల్లాపూర్‌లో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాజేశ్ భుయాన్ జీవనోపాధి కోసం తెల్లాపూర్‌కు వలస వచ్చారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సైన్ రెసిడెన్సీ లేబర్ క్యాంపులో ఉంటూ కూలీపనులు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల 8న రాత్రి లేబర్ క్యాంపు నుంచి బయటకు వెళ్లిన రాజేశ్ తిరిగి రాలేదు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పటాన్‌చెరులో..

పటాన్‌చెరు టౌన్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పటాన్‌చెరు పట్టణంలోని జేపీ కాలనీకి చెందిన శ్యామ్‌రావు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో 24న మధ్యాహ్నం శ్యామ్‌రావు తన ఫోన్ ఇంట్లో ఉంచి, బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య ఊర్వశి అంతటా వెతికినా ఎలాంటి ఆచూకి లభించలేదు. శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భర్త శ్యామ్ కోసం తెలిసిన వారి వద్ద,బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. శనివారం భర్త అదృశంపై భార్యా ఫిర్యాదు చేయగా, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

- రూ.11,290 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం



పోలీసుల అదుపులో నిందితులు

సదాశివపేట(సంగారెడ్డి): పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసుల అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం సదాశివపేట పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.11.290 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కురసాల నవిన్, పద్మ కృష్ణంరాజు, బురుగుపల్లి శేఖర్, కోల్కూర్ ప్రసన్న, మొల్లోల్లా రాజులను అరెస్ట్ చేశామని ఇన్‌స్పెక్టర నవీన్‌కుమార్ ఆయన తెలిపారు. పేకాట, మట్కా ఆడుతూ పట్టుబడితే చట్టపరంగ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

భూ తగాదాలో వ్యక్తిపై దాడి

- చికిత్స పొందుతూ మృతి
- పరారీలో నిందితుడు



సంఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం

మనోహరాబాద్ (తూప్రాన్): భూ వివాదం ఓ వ్యక్తి ప్రాణాలు బలికొంది. ఈ సంఘటన మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. శనివారం ఎస్ఐ సందీప్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోనాయపల్లి (పీటీ) గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మీనారాయణగౌడ్ (62)కు, పాలివాళ్ల (అన్నదమ్ముల పిల్లలు)కు భూ వివాదం కొనసాగుతోంది. శుక్రవారం లక్ష్మీనారాయణగౌడ్ స్కూటీపై మనోహరాబాద్‌కు పనిపై వెళ్లి తిరిగి వస్తుండగా పాలివాళ్లు మార్గమధ్యలో అడ్డుకొని దాడి చేశారు. దీంతో లక్ష్మీనారాయణ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో గాంధీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. తండ్రి మృతికి కిట్టు అలియాస్ మల్లికార్జున్‌గౌడ్ కారణమని ఆరోపిస్తూ మృతుడి కుమారుడు ప్రేమ్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పరారీలో ఉన్నారు. డీఎస్పీ యాదగిరిగౌడ్, సీఐ శ్రీధర్‌లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

బస్సు కిందపడి వృద్ధుడి మృతి

సిద్దిపేట కమాన్: ఆర్టీసీ బస్సు కింద పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన సిద్దిపేట పట్టణంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బస్టాండ్‌లో ప్రయాణికులను దింపి డిపోకు వెళ్తున్న క్రమంలో మిరుదొడ్డి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కాపర్ల నర్సింహులు (66) బస్సు వెనక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిద్దిపేట టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు ఆధారంగా గుర్తించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.